ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 03 సెప్టెంబరు , 2025 | పేజీలు : 06

# జిల్లాలో ఓటర్ తుది జాబితా విడుదల

**869 గ్రామపంచాయతీలు, 7494 పోలింగ్ కేంద్రాలు, ,1073506 మంది ఓటర్లు**

**ప్రజా పక్షం/నల్లగొండ:** గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా జిల్లాలో ఉన్న తుది ఓటర్ జాబితాను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ప్రకటించారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశం మేరకు గత ఆగస్టు నెల 28వ తేదీ న సంబంధిత ఎంపిడిఓల ద్వారా మండల కేంద్రాలు, గ్రామపంచాయతీలు,వార్డుల వారిగా పోలింగ్ కేంద్రాల ముసాయిదా ఓటర్ జాబితా ప్రచురించడం జరిగింది. ఈ ముసాయిదా ఓటర్ జాబితా, పోలీస్ కేంద్రాల జాబితా పై రాజకీయ పార్టీల నుండి అభ్యంతరాలను 28నుండి 30వరకు సమర్పించవచ్చని ఆదేశాలు జారి చేశారు.అయితే 31వ తేదీ వరకు వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి మంగళవారం తుది జాబితాను ప్రకటించారు. జిల్లాలో 33 మండలాలలో 869 గ్రామపంచాయతీలలో 7494 పోలింగ్ కేంద్రాలు గా ప్రకటించగా 10లక్షల 73వేల 506 ఓటర్‌లు ఉన్నారు.అందులో స్త్రీలు 5లక్షల860, పురుషులు 5లక్షల42వేల 589తో పాటు థర్డ్ జెండర్ 57 ఓటర్లుగా గుర్తిస్తూ తుది చెబుతాను విడుదల చేశారు.

# దరఖాస్తులు పరిశీలించాలి

### జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ఉపయోగించుకోండి..

### డిండిలో కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మిక తనిఖీలు



**ప్రజాపక్షం/డిండి:** జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హత ఉన్న వారందరూ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆసరా పెన్షన్ లాంటివి వస్తున్నప్పటికి ఈ పథకానికి అర్హులని తెలిపారు. కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేసే ఈ పథకం కింద ఒకేసారి రూ. 20వేల ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు. మంగళవారం కలెక్టర్ నల్గొండ జిల్లా గుండ్లపల్లి (డిండి) ఎంపిడివో కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ స్టేషన్లపై సమీక్షించారు. ఆయా పోలింగ్ కేంద్రాల వారిగా మౌలిక వసతులు, ఓటర్లు, మండలంలో ఉన్న పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల సంఖ్య ఆధారంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకంపై తహశీల్దార్ శ్రీనివాస్‌తో మాట్లాడుతూ జాతీయ కుటుంబ ప్రయోజన పథకం దరఖాస్తులన్నింటిని విచారణ చేసి త్వరితగతిన ఆర్డీవోకు పంపించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి వంట గది, డైనింగ్ హాల్, పరిసరాలను, తరగతి గదులను తనిఖీ చేశారు. తరగతి గదిలోకి వెళ్ళి విద్యార్థినిలతో ముఖాముఖి మాట్లాడుతూ వివిధ కూరగాయాలు, ఆకుకూరల వల్ల కలిగే ప్రయోజనాలపై వారికి అవగాహన కల్పించారు. పాఠశాల ఆవరణను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ కుటంబ ప్రయోజన పథకం నిరంతరం కొనసాగే ప్రక్రియ అని, గడిచిన కొన్ని సంవత్సరాల నుండి ఈ పథకం కింద సరైన దరఖాస్తులు రానందున నల్గొండ జిల్లాల్లో ప్రత్యేకంగా డ్రైవ్ లా నిర్వహించి అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 01, 2017 నుండి ఇప్పటివరకు కుటుంబ పెద్ద మరణించి ఉంటే ఆ కుటుంబానికి ఒకేసారి రూ. 20వేలు ఆర్థిక సహాయం కింద అందుతుందని తెలిపారు. అందువల్ల అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. తహశీల్దార్లు వారికి వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించి ఆర్డీవోలకు పంపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణారెడ్డి, ఎంపిడివో వెంకన్న, తహశీల్దార్ శ్రీనివాస్‌గౌడ్, కేజిబివి స్పెషల్ ఆఫీసర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి ఇబ్బందులు ఉండొద్దు

### నిమజ్జనాన్ని సజావుగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి : కలెక్టర్



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ఎలాంటి ఇబ్బందులకు ఆస్కారం ఇవ్వకుండా వినాయక నిమజ్జనాన్ని సజావుగా నిర్వహించేలా అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. వినాయక నిమజ్జనంపై మంగళవారం కలెక్టర్ సమావేశ మందిరంలో కలెక్టర్ జిల్లా, డివిజన్ అధికారులతో వెబెఎక్స్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. నిమజ్జనం జరిగే సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్ ప్రాంతాలలో ఆర్‌డిఓల కార్యాచరణ ప్రణాళికలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అన్నిచోట్ల నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఎవరూ నీళ్ళలో పడిపోకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, అవసరమైనంత వెలుతురు ఉండేలా లైటింగ్ ఏర్పాటు చేయాలని, హెల్త్ క్యాంపులు, హెల్ప్ డెస్క్‌లు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, అంబులెన్స్, ఫైర్ ఇంజన్లు ఏర్పాటు చేయాలన్నారు. సూర్యాపేటలోని సద్దుల చెరువు, రత్నాపురం, కోదాడలో పెద్ద చెరువు, హుజూర్‌నగర్‌లో మఠంపల్లి, చింతలపాలెం ఘాటు, నేరేడుచర్ల, పాలకీడు, ఘాట్ల వద్ద నిమజ్జనం జరిగే అవకాశం ఉందని, ఈనెల 4, 5, 6వ తేదీలలో నిమజ్జనానికి వినాయక విగ్రహాలు వస్తాయని ఆర్‌డిఓలు జిల్లా కలెక్టర్‌కు వివరించగా, స్పష్టమైన తేదీలను సంబంధిత ఆర్గనైజేషన్ల ద్వారా సేకరించి దానికి తగ్గట్లుగా ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అపశృతి చోటు చేసుకోకుండా ఆయా శాఖలు వారికి సంబంధించిన విధులు జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. నిమజ్జనం జరిగే అన్ని చోట్ల హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయడమే కాకుండా, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, అన్ని శాఖలు వారికి సంబంధించి ఒక ప్రతినిధిని కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేసి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసే కంట్రోల్ రూమ్‌కి అనుసంధానం చేయాలన్నారు. బారికేడింగ్, లైటింగ్ విషయంలో రాజీపడవద్దని, ఈ రోజు సాయంత్రంలోగా రూట్ మ్యాప్ తయారు చేసి తనకు సమర్పించాలని ఆదేశించారు. నిమజ్జనం చేసే రోజు ట్రాఫిక్ దారి మళ్లింపు పై ప్రజలకు ముందే అవగాహన కల్పించేందుకు ప్రెస్‌నోట్ జారీ చేయాలని, అలాగే నిమజ్జనం రోజున బెల్ట్‌షాపులు మూసివేయాలని, మద్యం అమ్మకాలు నిలిపివేయాలని ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్‌పి కె నరసింహ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో పోలీసు అధికారులు బందోబస్తుతో పాటు, నిమజ్జనం సాఫీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. రహదారులపై పెద్ద, పెద్ద గుంతలను పూడ్చివేయాలని, వినాయకులు వచ్చే దారి నిమజ్జనం అయిపోయిన తర్వాత తిరిగి వెళ్ళే దారులు స్పష్టంగా ఉండేలా చూడాలని, గజ ఈతగాళ్లు ఉదయం విధులలోకి రిపోర్ట్ చేసినప్పటి నుండి నిమజ్జనం పూర్తయ్యే వరకు అక్కడే ఉండాలన్నారు. వినాయక విగ్రహాలను తరలించే వాహనాల డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. నిమజ్జనం చేసే రోజు డ్రైడే నోటిఫికేషన్ ఇస్తామని తెలిపారు. సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్ ఆర్‌డిఓలు, వైద్య ఆరోగ్య, మత్స్య, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పేద పిల్లలకు కార్పొరేట్ విద్య

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**ప్రజాపక్షం/చింతలపాలెం:** పేద పిల్లలు కార్పోరేట్ విద్యను అభ్యసించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం చింతలపాలెం మండల కేంద్రంలో రూ.4కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ చింత్రియాల మెయిన్‌రోడ్డు నుండి కెజిబివి పాఠశాల వరకు సిసిరోడ్డు నిర్మించాలని, అదే విధంగా పాఠశాల చుట్టుప్రహరిగోడ నిర్మించాలని, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నికోలస్‌తో మంత్రి ఫోన్లో మాట్లాడి మంజూరు చేయించారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చింతలపాలెం మండలానికి రావడానికి సరైన రోడ్డు వసతి ఉండేది కాదని, అలాంటి ఈ 30 సంవత్సరాలలో చింతలపాలెం మండల సర్వతోముఖాభివృద్ధితో ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి అన్నారు. చింతలపాలెం మండలంలో నక్కగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ ముత్యాల బ్రాంచ్ లిఫ్ట్ ఇరిగేషన్, రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మించి తద్వారా ప్రతి ఎకరానికి సాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్, జిల్లా ఎస్‌పి కె.నర్సింహా, ఆర్డీవో శ్రీనివాసులు, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కోఆర్డినేటర్ పూలమ్మ, ప్రత్యేక అధికారి ప్రసన్నకుమార్, టిజి డబ్ల్యూఐడిసి డిఈ రమేష్, తహసిల్దార్ సురేందర్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి

### కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్



**ప్రజాపక్షం/కోదాడ:** విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో మండలస్థాయి ఆటలపోటీలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న గదికి వెళ్లి పాఠశాల భోదన అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉదయం వివిధ పాఠశాలల విద్యార్థులచే మార్చ్ ఫాస్ట్ అలరించింది. ఎస్‌జిఎఫ్ (స్కూల్ గేమ్స్ పెడరేషన్) ఆధ్వర్యంలో మండల స్థాయిలో 14 సంవత్సరాల లోపు వయసు కలిగిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు, రెండు రోజుల పాటు కోదాడ పట్టణ, గ్రామీణ ప్రాంతాల కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలు నిర్వహించి విజేతలను జిల్లా స్థాయికి ఎంపిక చేయనున్నట్లు ఎస్‌జిఎఫ్, మండల ప్రధాన కార్యదర్శి పిడి కొండలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ మండల విద్యాధికారి సలీంషరీఫ్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఆర్డీవో సూర్యానారాయణ, తహసిల్దార్ వాజీద్‌అలీ, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుశీలబాయి పాల్గొన్నారు.

## వీధి కుక్కల నియంత్రణకు అవగాహన

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** వీధి కుక్కల నియంత్రణకై మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు మంగళశారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ వెటర్నరీ ఆఫీసర్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ స్కూల్ విద్యార్థులకు రేబిస్, వ్యాక్సినేషన్ మీద అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏడీ శంకర్‌రావు, వెంకట్‌రెడ్డి, హెచ్‌ఎం విజయకుమారి, వెంకటరమణ, శ్వేత, రవి పాల్గొన్నారు.

## రేబిస్ వ్యాధిపై అవగాహన అవసరం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రేబిస్ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని జిల్లా పశువైద్యాధికారి జివి.రమేష్ అన్నారు. మంగళవారం పట్టణంలోని జడ్పీగర్ల్స్ హైస్కూల్‌లో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించి ఆయన మాట్లాడారు. ప్రతి జంతువులను ప్రేమ, దయ, కరుణతో చూడాలని, పిల్లలు చిన్నప్పటి నుంచే జంతువులతో ప్రేమగా మెలగాలని తెలియచేశారు. కుక్కల ద్వారా వ్యాప్తి చెందే రేబిస్ వ్యాది పట్ల అప్రమత్తంగా ఉండాలని, కుక్కలను హింసించకూడదని, కుక్కలు పరిగెత్తుకుంటూ వచ్చినప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మనం రక్షించుకునే విధానాన్ని తెలియచేశారు. ప్రమాదవశాత్తు కుక్క కాటుకు గురైనట్లయితే వెంటనే ప్రభుత్వ వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయని వెంటనే జిల్లాలోని టీకాలు పశువైద్యశాలల్లో అందుబాటులో ఉన్నాయని, వెంటనే జిల్లాలోని అన్ని కుక్కలకు టీకాలు వేయించాలని కోరారు. మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ త్వరలో కుక్కలకు కుటుంబ నియంత్రణ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు చెత్తను బయట వేయకుండా చెత్తబండిలో వేయాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, శంకర్‌రావు, ప్రధానోపాధ్యాయులు విజయకుమారి, ఉపాద్యాయులు పాల్గొన్నారు.



## గణనాథుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** గణనాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలని మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎస్‌పిఎల్ క్రికెట్ టీం ఆధ్వర్యంలో మాజీ జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నల్గొండ రోడ్డులో ఏర్పాటు చేసిన గణేషుని వద్ద ఆమె పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు మాజీ ఎంపిపిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. పూజా అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదాలు, అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ యువ నాయకుడు విప్పలపల్లి జితేందర్ యాదవ్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు మంగ్యానాయక్, గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు సంపెంగల మురళి, చారి, నాగరాజునాయక్, మల్లేష్, యాదగిరి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## హరికృష్ణ జయంతి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** టీడీపీ నాయకుడు, మాజీ ఎంపీ నందమూరి హరికృష్ణ 69వ జయంతిని పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. హరికృష్ణ కార్యకర్తల పట్ల, సమాజం పట్ల ఆయన చూపిన అంకిత భావాన్ని ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిలకల వెంకన్న, మైనార్టీ నాయకులు నసీరొద్దిన్‌బాబా, నాయకులు రావిరాల నాగేందర్, పొట్ల శంకర్‌రావు, దాసోజు కాంతాచారి తదితరులు ఉన్నారు.

## పాస్టర్స్ అసోసియేషన్ కీలకపాత్ర పోషించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** జిల్లాలో క్రైస్తవ మైనారిటీల ఆర్థిక, సామాజిక స్థితిని మెరుగుపరచడంలో పాస్టర్స్‌అసోసియేషన్ కీలకపాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. తెలంగాణ క్రైస్తవ మైనారిటీల ఫైనాన్స్ కార్పోరేషన్ (టిజిసిఎంఎఫ్‌సి) చైర్మన్ దీపక్ జాన్ కొక్కడన్ మంగళవారం జిల్లాకు విచ్చేసి, జిల్లా పాస్టర్స్ అసోసియేషన్‌తో కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గ్రామస్థాయికి చేరవేసి ప్రతి అర్హుడూ లబ్ధిపొందేలా చూడడం అందరి బాధ్యతన్నారు. చైర్మన్ దీపక్‌జాన్ కొక్కడన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవ మైనార్టీల అభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలు, రుణ సౌకర్యాలు, శిక్షణ కార్యక్రమాలు అమలు చేస్తుందని వివరించారు. వీటిని మరింత మంది లబ్ధిదారులు పొందేలా ప్రతి పాస్టర్ తమ సంఘ సభ్యులకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి కార్పోరేషన్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ నాయక్, పాస్టర్స్, క్రైస్తవ నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనంను జరుపుకోవాలని 45వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 45వ వార్డు గండూరి జానకమ్మ వాటర్ ప్లాంట్ వద్ద గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద మంగళవారం ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు, పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్, గణేష్ నవరాత్రి యూత్ ఉత్సవ కమిటి సభ్యులు తల్లాడ ప్రసన్న, కుక్కడపు బిక్షం, కుక్కడపు కృష్ణ, కొప్పు సందీప్, ఉపేందర్, శంకర్, సాయి, వేణు, ఉప్పి పాల్గొన్నారు.

## అన్నదానం చాల గొప్పది



**ప్రజాపక్షం/మునగాల:** అన్నిదానాల్లో కన్న అన్నదానం చాల గొప్పదని సీతరామచంద్రస్వామి వినాయక ఉత్సవ కమిటి సభ్యులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని 1వ వార్డులో వినాయక విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్నదానాన్ని వారు ప్రారంభించారు. ఈసందర్భంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని అన్నదానాలు చేయడం చాల సంతోషమన్నారు. దాతల సహకారంతోనే అన్నదానం ఏర్పాటు చేసినట్లు కమిటి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోత్కూరి బ్రహ్మాచారి, సిరికొండ వీరయ్య, ప్రతాపనేని సతీష్, కుందురు పుల్లారెడ్డి, పాలేటి ప్రవీణ్‌కుమార్, మోత్కూరి కమలచారి, మహిళలు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** వినాయక చవితి పండుగ నేపథ్యంలో పోచంపల్లి పట్టణంలో వినాయక మండపానికి టార్పాలిన్ కవర్ కప్పుతుండగా ప్రమాదవశాత్తుపై నుండి జారి కిందపడి మరణించిన పోతగళ్ల సతీష్ కుటుంబానికి మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవ రెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భారత లవకుమార్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంబరీష్ రెడ్డి, మన్నే వెంకటరెడ్డి, భూపాల్ రెడ్డి, ఫకీర్ మల్లారెడ్డి, గునిగంటి వెంకటేష్, ఈదయ్య, భూషణ్ పాల్గొన్నారు.

## ఉద్యమకారుడికి మాజీ ఎమ్మెల్యే నివాళి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి పట్టణంలోని 11వ వార్డుకు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మెరుగు జెన్నయ్య యాదవ్ సోమవారం గుండెపోటుతో మరణించిన ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి ఓదార్చారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో వారు చేసిన పోరాటాన్ని గుర్తు చేశారు. మాజీ జెడ్పిటిసి కోట మల్లారెడ్డి పుష్పలత, మండల మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, పిఏసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, ఆ పార్టీ మండల అధ్యక్షులు వాటి సుధాకర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు సీత వెంకటేశం, మాజీ కౌన్సిలర్స్ ప్రధాన కార్యదర్శి గునిగంటి మల్లేశం గౌడ్, మాజీ వార్డ్ సభ్యులు జిలకల యాదగిరి, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలని ధర్నా




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం పార్టీ నాయకులు మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి డీఏవో శ్రీనివాస్‌శర్మకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ సీపీఎం ఆధ్వర్యంలో గ్రామాల్లో చేపట్టిన అధ్యయన యాత్రలో ప్రజలు తమ దృష్టికి పలు సమస్యలను వెలిబుచ్చారని, వాటిని వెంటనే అధికారులు పరిష్కరించాలన్నారు. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, వీది దీపాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రైతులకు సరిపడా యూరియా అందించాలని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, పేదలందరికి పెన్షన్లు అందించడంతోపాటు ప్రభుత్వం ఎన్నికల్లో పేదలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు, సత్యానారాయణరావు, పద్మ, రామ్మూర్తి, అంజాద్, సైదులు, అరుణ, ఊర్మిల, గోవర్ధనమ్మ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రాస్తారోకో

**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** కాళేశ్వరంపైన కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలకు నిరసనగా రాయగిరి మోత్కూర్ రహదారిపై మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. జిల్లా నాయకులు కోరే బిక్షపతి బీసు ధనలక్ష్మి, మామిడి శ్రీనివాస్ రెడ్డి, గజ్జెల్లి శంకర్, అబ్బ సాయిలు పాల్గొన్నారు.



## సిబిఐ దర్యాప్తు బూటకం

**ప్రజాపక్షం/మునగాల:** కెసిఆర్‌ను బద్నాం చేసేందుకే సిబిఐ దర్యాప్తు బూటకమని బిఆర్ఎస్ మండల నాయకులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై నల్లబ్యాడ్జిలతో నిరసన తెలుపుతూ సిఎం రేవంత్‌రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆకుపాముల సోసైటీ చైర్మన్ రామిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కోలా ఉపేందర్, ఎల్పి రామయ్య, నర్రా సత్యనారాయణరెడ్డి, ఇంద్రశేఖర్‌రెడ్డి, బెల్లంకొండ వెంకన్న, షేక్ రంజాన్, జిల్లేపల్లి రమేష్, జగన్నాధం, లంజపల్లి రాజేష్, గట్టు గురుమూర్తి, ఎల్పి నాగబాబు పాల్గొన్నారు.





## జానపద నృత్యంలో ప్రభుత్వ పాఠశాలకు ద్వితీయ బహుమతి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : భువనగిరి జిల్లా విద్యా శాఖ, సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కళా ఉత్సవ్ పోటీలలో పోచంపల్లి మండలంలోని జిబ్లక్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన జానపద నృత్యానికి రెండవ బహుమతి పొందినట్లు మంగళవారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల విద్యార్థులను అభినందిస్తూ ఇదే స్ఫూర్తితో మరిన్ని జిల్లా రాష్ట్ర స్థాయి పోటీలలో గెలుపొంది పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ఖలీమ్ ఉపాధ్యాయులు ఏఏపీసి చైర్మన్, గ్రామస్థులు శుభాకాంక్షలు తెలిపారు.

## వేతనాలు చెల్లించాలి



**ప్రజాపక్షం/ రామన్నపేట:** గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ ఆద్వర్యంలో స్తానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాము మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు గ్రామాల్లో వెట్టిచాకిరి చేస్తూ పారిశుద్ధ్యాన్ని మెరుగుపరుస్తున్నా ప్రభుత్వం గత ఐదు నెలలుగా జీతాలు అందించకపోవడంతో కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు గాదె ఎల్లయ్య, నాయకులు మంచాల రేణుక, లచ్చిస్వామి, నరసింహా, సాలయ్య, శోభా, ముత్తమ్మ, లక్ష్మ మ్మ, జయమ్మ పాల్గొన్నారు.

## శోభాయాత్ర ప్రశాంతంగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/నూతనకల్** : గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని నూతనకల్ తహశీల్దార్ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, ఆర్‌డిఓ ఆదేశాల మేరకు ఈనెల 5, 6 తేదీలలో నిర్వహించబోవు గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా రెవెన్యూ, పంచాయితీరాజ్, పోలీసు వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జనోత్సవం సందర్భంగా తగు జాగ్రత్తలు వహించి నిమజ్జన శోభాయాత్ర నిర్వహించాలన్నారు. శాఖల వారీగా టీములను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి సునీత, గ్రామ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# ఆశా వర్కర్స్‌కు కనీస వేతనం పెంచాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆశా వర్కర్ల కనీస వేతనం ఇస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి వెంటనే అమలు చేయాలని బిఆర్‌టియు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు, ఆశా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంపటి గురూజీ డిమాండ్ చేశారు. మంగళవారం అంబేద్కర్‌నగర్ గిరినగర్‌లోని అర్బన్ హాస్పటల్ ఎదుట ఆందోళన నిర్వహించి అనంతరం వైద్యాధికారికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఉద్యోగ భద్రత కల్పించి, అధికారుల వేధింపులు ఆపాలన్నారు. ఏపి ప్రభుత్వం ఇచ్చిన ప్రకారం ఆరోగ్యభీమా, ప్రమాద భీమా, ఇన్సూరెన్స్ సౌకర్యం రూ.50లక్షల ఇవ్వాలని, ఆశా వర్కర్ చనిపోతే ఖర్చులకు రూ.30వేలు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ.5లక్షలు ఇవ్వాలని, అర్హులైన ఆశాలకు వెయిటెజ్ ఇచ్చి ఏఎన్‌ఎం పోస్టుల్లో భర్తీ చేయాలని కోరారు. ఆశా వర్కర్స్‌కు 6నెలల వరకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని, ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ సూర్యాపేట పట్టణ అధ్యక్షురాలు జి సక్కుబాయి, నాగలక్ష్మి, వెంకటరమణ, ఉమ, విజయలక్ష్మి, పర్వీన్, మరియమ్మ, రహేన, బైనాబాయి, నవ్య, వసంత, కవిత, బుజ్జి, నాగపూర్ణిమ, నాగమణి పాల్గొన్నారు.

# కవిత సస్పెన్షన్‌తో పార్టీకి నష్టం లేదు

**మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి**

**ప్రజాపక్షం/చిట్యాల:** కవితను బిఆర్‌ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం వల్ల పార్టీకి ఎలాంటి నష్టం వాటిల్లదని నల్లగొండ జిల్లా నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. పార్టీ నుండి కవితను సస్పెండ్ చేయడంపై ఆయన మంగళవారం స్పందించారు. పార్టీ లైన్ దాటిన వారిపై చర్యలు తీసుకోవడం సమర్థనీయమేనని, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారు ఎంతటి వారినైనా పార్టీ ఉపేక్షించదని ఆయన అభిప్రాయపడ్డారు. పార్టీ అధినేత కెసిఆర్‌కు రక్తసంభదీకులైనా, పార్టీ నాయకులైనా ఒక్కటేనని అన్నారు. మరోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని అందరూ భావిస్తున్న తరుణంలో కవిత బహిరంగ వాఖ్యలు సమర్థనీయం కాదన్నారు. గత 20 నెలలుగా ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై గట్టి పోరాటం చేస్తున్న నాయకులు హరీష్‌రావు, కెటిఆర్‌లపై విమర్శలు చేయడం సరికాదన్నారు. జోడెడ్ల లాగా వారిరువురు పార్టీని కాపాడుతూ, ప్రజలకు అండగా అవిశ్రాంతంగా పోరాటం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్, బిజెపిలు చేస్తున్న విమర్శలను కవిత చేస్తుందని, కవిత వెనుక ఎవరు ఉన్నారనేది అందరికి అర్థమౌతుందని చిరుమర్తి అన్నారు.

# ఫ్రెండ్స్‌యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం





**ప్రజాపక్షం/కోదాడరూరల్:** మండల పరిధిలోని దొరకుంట గ్రామంలోని 11 వ వార్డులో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్నదానంను గ్రామపెద్దలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ సభ్యులను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్‌యూత్ సభ్యులు గోపి, పవన్, వెంకటేష్, రవి, ఆదిజాన్, వీరబాబు, నరేష్, మనోహర్, సైదులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : అన్నదానం మహాదానమని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డిలు అన్నారు. గణేష్ నవరాత్రోత్సవాలలో భాగంగా మంగళవారం పట్టణంలోని 27వ వార్డులోని ఎస్‌వి ఇంజనీరింగ్ కళాశాల వెనుక మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బైరు దుర్గయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు శనగాని రాంబాబు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్‌అలీ, పిసిసి ఎస్‌సి సెల్ వైస్ చైర్మన్, మాజీ జడ్‌పిటిసి చింతమళ్ళ రమేష్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ నాయుడు, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎంపిడిఒకు వినతి

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో దేవేందర్‌రావుకు గ్రామ పంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అంతకు ముందు ఎంపిడివో కార్యాలయం ముందు జిపి కార్మికులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిపి కార్మికుల జిల్లా యూనియన్ నాయకుడు బందెల బిక్షం మాట్లాడుతూ జిపి కార్మికులకు బకాయి వేతనాలను చెల్లించాలని, వేతనాలకు బడ్జెను కేటాయించి, వేతనాలు చెల్లించాలని, జీవో నెం. 51ని సవరించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులు ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ. 5లక్షలు, ఇన్సూరెన్స్, ఈఎస్‌ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనీ



ఫెస్టో లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, కార్మికులందరికి ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని, మరణించిన కార్మికులకు దహనసంస్కారాలకు రూ. 10వేలు కాకుండా రూ. 20వేలు ఇవ్వాలని, ప్రమాదాలు జరిగి కార్మికులు మరణిస్తే రూ. 20లక్షల నష్టపరిహారం ప్రభుత్వం అందించాలని, కార్మికులకు గుర్తింపు కార్డులను మంజూరు చేయాలని కోరుతూ తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో పరశురాములు, గిరిబాబు, మల్లయ్య, నర్సింహాచారి పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు ఆహ్వానం

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్** : మండల పరిధిలో బాలెంల సమీపంలోని అరవిందాక్ష ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ నీల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జువాలజీ 1, కంప్యూటర్ సైన్స్ 1, కామర్స్ 2 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. అర్హులైన మహిళా అభ్యర్థులు ఈనెల 6 లోగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. సంబంధిత సబ్జెక్టులలో పీజీలో 55శాతం మార్కులు, నెట్ లేదా సెట్, కనీసం మూడు సంవత్సరాల బోధన అనుభవం ఉండాలని పేర్కొన్నారు. ఈనెల 8 సోమవారం ఉదయం 10 గంటల నుండి డెమోలు నిర్వహించనున్నట్లు వివరించారు. మరిన్ని వివరాలకు 9398316225, 7555010681లకు సంప్రదించాలని కోరారు.

## ప్రజలందరిపై గణనాథుడి ఆశీస్సులు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డిలు అన్నారు. మంగళవారం పట్టణంలోని 37వ వార్డు (గౌడ్స్ బజారులో) జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బైరు శైలేందర్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బైరు నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశుడి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేసి అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్‌అలీ, కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, పిసిసి ఎస్‌సి సెల్ వైస్ చైర్మన్, మాజీ జడ్‌పిటిసి చింతమళ్ళ రమేష్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ నాయుడు, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి



**ప్రజాపక్షం/మర్రిగూడ:** విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలోను రాణించాలని తాహసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు కోరారు. స్కూల్ గేమ్స్ ఫడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మర్రిగూడ మండల కేంద్రంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రాంగణములో మండల స్థాయి క్రీడలు ఘనంగా జరిగాయి. 8 జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల విద్యార్థులు రెండు ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులు ఆటల పోటీలలో పాల్గొన్నారు. గెలిచిన రెండు వందల పది మంది విద్యార్థులకు మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి తన సొంత ఖర్చులతో బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాదగొని లింగయ్య, ఫిజికల్ డైరెక్టర్ వేదవతి, మాజీ ఎంపీటీసీ విష్ణు, బిచ్చు నాయక్ నాయక్, పాండు, కృష్ణ, జావేద్, పీటీలు జంగయ్య పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో ఎస్ఐ



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామంలో వినాయక శర్నవరాత్రులలో భాగంగా హనుమాన్ ఆలయంలో ఏర్పాటు చేసిన గణనాథున్ని మంగళవారం స్థానిక ఎస్ఐ తేజంరెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు ఎస్ఐకి శాలువాతో సన్మానించారు. మాజీ జెడ్పి వైస్ చైర్మన్ గడ్డమీది పాండరి, లింగం, ఐలయ్య, మొగులాల్, మహోదయ, నర్సిరెడ్డి, నగేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

## పెన్‌పహాడ్ ఎంపిఓగా బీస్ రాజేశ్వర్



**ప్రజాపక్షం/సూర్యాపేట (పెన్‌పహాడ్)** : పెన్‌పహాడ్ మండల అభివృద్ధి కార్యాలయంలో నూతన ఎంపిఓగా బీస్ రాజేశ్వర్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన గతములో ఆత్మకూర్(ఎస్) మండలంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై పెన్‌పహాడ్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పరిష్కరిస్తానని అన్నారు.

## సిఎం దిష్టిబొమ్మ దహనం



**ప్రజాపక్షం/మోటకొండూర్** : కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవకతవకలు జరిగాయని సిబిఐ ఎంక్వయిరీలో నిజా నిజాలు నిగ్గుతేల్చాలని అధికార కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలకు నిరసనగా తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బోమ్మ దహనం చేస్తూ నిరసన తెలుపాలని రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మోటకొండూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బోట్ల యాదయ్య ఆధ్వర్యంలో నిరసన తెలిపి రేవంత్ రెడ్డి దిష్టి దహనం చేసే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డపడి బగ్నం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లింగాల శ్రీకర్ రెడ్డి, పల్లా వెంకట్ రెడ్డి, పైల్ల సత్యనారాయణ రెడ్డి, యండి బురాన్, అంజిరెడ్డి, జివికలపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి నాయకులకు పాలాభిషేకం



**ప్రజాపక్షం/తుర్కపల్లి** : మండల కేంద్రంలో బీసీ సెల్ మండల అధ్యక్షులు రామగోని వెంకటేష్ గౌడ్, ఓబీసీ జిల్లా కో ఆర్డినేటర్ దేవురుప్పల ఐలయ్య ఆధ్వర్యంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో ఆమోదించిన సందర్భంగా మండల కేంద్రంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఛాడ భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఏలిగల ఎంకన్న, పలుగుల శ్రీనివాస్, పనుగట్ల సుదర్శన్ గౌడ్, గడ్డమీది నిఖిల్ గౌడ్, మారగోని ప్రవీణ్, పవన్ రఘు, రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల తుది జాబితా విడుదల

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి**: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలోని అన్ని వార్డుల పోలింగ్ స్టేషన్ల ఓటర్ల తుది జాబితాను ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాలో గోడకు అతికించడం జరిగిందని, ఇట్టి జాబితా పై అభ్యంతరాలు ఉంటే తమ దృష్టి కి తీసుకురావాలని ఎంపీడీఓ ఉమేష్ కుమార్ తెలిపారు.




# ప్రతి సోమవారం బిల్లులు చెల్లింపు

### కలెక్టర్ కలెక్టర్ హనుమంతరావు



**ప్రజాపక్షం/ రామన్నపేట:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేసుకునే లబ్ధిదారులకు ప్రతి సోమవారం బిల్లులను చెల్లిస్తున్నానమని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఇందిరమ్మ ఇండల నిర్మాణంలో రామన్నపేట మండలం ముందంజలో ఉందని వేగంగా నిర్మాణాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేసుకునేవారికి ప్రభుత్వం అన్ని రకాల సహకారాలు అందిస్తుందన్నారు. నిర్మాణానికి కావాల్సిన ఇసుకను ఉచితంగా అందచేస్తున్నామని, ఇటుక, కంకర ధరలు సైతం మార్కెట్ రేటు కంటే తక్కువ ధరకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం వర్షాల కారణంగా ఇసుక సరఫరాలో కాస్త ఆలస్యం అవుతుందన్నారు. ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎంపీ చామల కిరణ్‌కుమారరెడ్డి ఇండ్ల నిర్మాణం చేసుకునే పేదలకు ఆర్థిఖ సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఆర్థిక పరిస్థితి కారణంగా నిర్మాణంలో వెనుకబడిన లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి కావాల్సిన మెటీరియల్స్‌ను ఉద్దెర ఇచ్చి బిల్లు రాగానే తీసుకునే విధంగా సహకరించాలని కోరామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు సకాలంలో అందుతున్నందున నిర్మాణాలను వేగవంతం చేసి సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందచేశారు. ఆయన వెంట తహసీల్దార్, ఎంపీడీవోలు ఉన్నారు.

# వార్షిక పరీక్షల్లో మంచిమార్కులు తెచ్చుకోవాలి



### జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్

**ప్రజాపక్షం/కోదాడ:** విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షల్లో పట్టుదలతో చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్ లాల్ పవార్ అకాంక్షించారు. మంగళవారం కోదాడ మండలం కొమరబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతిలో జరుగుతున్న ఫిజిక్స్ సబ్జెక్ట్ నోట్‌బుక్ లను పరిశీలించారు. పదవ తరగతి పరీక్షలకు రైటింగ్ బాగా ప్రాక్టిస్ చేస్తేనే మంచి మార్కులు వస్తాయని సూచించారు. మీరు భవిష్యత్‌లో ఏమి అవ్వాలని ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకుని చదువుకుంటే కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు తెలియజేసి ప్రోత్సహించారు. అనంతరం కోదాడ పట్టణంలోని వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పనులు వేగవంతంగా జరిగేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కాంట్రాక్టర్‌ను అదేశించారు. ఆయన వెంట కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, తహసిల్దార్ వాజీద్‌అలీ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఎంఇవో సలీంషరిఫ్, ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రవీణ్, ప్రధానోపాధ్యాయులు గోవింద్, మార్కేండేయ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి** : మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న స్థానిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తహసిల్దార్ వెంకటేశ్వరరావుకి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, సీనియర్ నాయకులు చెరుకు పెద్దులు మాట్లాడుతూ వర్షాలు పడుతున్నందున గ్రామాలలో రోడ్లు మొత్తం బురదమయంగా మారిందని,ప్రతి గ్రామంలో సిసి రోడ్లు మురికి కాలువలు పూర్తి చేయాలని కోరారు. నార్కట్ పల్లి నుండి మాంద్రకి వెళ్లే రోడ్డు అస్తవ్యస్తంగా ఉందని, ఔరవాని, బి వెల్లంల లో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీకి నోచుకోలేదన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇండ్లు ఇస్తున్నారని తెలిపారు. అరులైన పేదలకు పెన్షన్లు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కుమ్మరి శంకర్, కొప్పు శ్రవణ్, ఆమనగంటి ఐలయ్య,దండు రవి, కల్లూరి కంట్ల మహేశ్వర్,కట్ట రామచంద్రం, బుల్లెద్దు సైదులు,సోమనబోయిన సైదులు, అర్థం శ్రీనివాస్, మహమ్మద్ అలీ, శాఖ కార్యదర్శిలు దండు నాగరాజు, శ్రీను,గోపాల్ రామలింగయ్య పాల్గొన్నారు.

## తుది ఓటరు జాబితా విడుదల

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని 46 గ్రామపంచాయతీల తుది ఓటరు జాబితాను మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి జూలకంటి వెంకట్‌రెడ్డి, ఎంపీడీవో శేషగిరిశర్మలు విడుదల చేసి మా ట్లాడారు. 46 గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఓటరు జాబి తాను పంచాయతీ కార్యదర్శులు పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం గ్రామపంచాయతీ వార్డుల్లో ఓటరు జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితాను విడుదల చేసి ప్రజలకు అందు బాటులో ఉంచామన్నారు. అభ్యంతరాలు స్వీకరించిన తరువాత మార్పులను చేసి జిల్లా ఉన్నతాధికారుల ఆమోదం అనం తరం తుది జాబితాను విడుదల చేశామన్నారు. ఎంపీవో రమేష్, సూపరింటెండెంట్ కరుణాకర్ రావు, ఎస్ఏ పాషాలు పాల్గొన్నారు.







## జంగారెడ్డి పూజలు

**ప్రజాపక్షం/వలిగొండ** ః వలిగొండ పట్టణ కేంద్రంలో వైఎస్సిఏ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుని వద్ద మంగళవారం ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి పా ల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వైయస్ సిఎ సభ్యు లు ఆయన శాలువాతో సన్మానించారు.



## దాతల సేవలు అభినందనీయం

**ప్రజాపక్షం/మోటకొండూర్** : ప్రభుత్వ పాఠశాలలలో సౌకర్యాలు మెరుగు పర్చడంలో దాతల సహకారం అభినందనీయం అని మోటకొండూర్ ఎంఈఓ కే.రఘురామి రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం మోటకొండూరు మండలంలోని ఎంపీపీఎస్ చాడ పాఠశాలలో చదివే విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్‌ను పబ్బతి శ్రీనివాస్ రెడ్డి అందించడం, పాఠశాలలోని తరగతి గదులకు విద్యుత్ సౌకర్యాన్ని అనంతుల వెంకటరెడ్డి ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.అనంతరం దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చాడ కాంప్లెక్స్ హెచ్ఎం బాల గంగాధర్ రెడ్డి , ప్రైమరీ స్కూల్ హెచ్ఎం కృష్ణవేణి , జక్క రోషి రెడ్డి, జక్క యాది రెడ్డి,మన్నెం నర్సిరెడ్డి , జక్క దేవేందర్ రెడ్డి, జక్క రామ్ రెడ్డి, పబ్బతి కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మంగళవారం మాజీ ఉమ్మడి నల్లగొండ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు రామగిరి శివసాయి ఆధ్వర్యంలో పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతల నాగార్జున, ఎవిరావు, శంకర్ నాయక్, హుస్సేన్, లింగ, చరణ్, కళ్యాణ్, వీర, ఆకాష్, శ్రవణ్, సతీష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/చండూరుః** మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్కల నర్సింహ్మా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రేస్ పార్టీ చండూరు మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం, మాజీ మండల అధ్యక్షుడు పల్లె వెంకన్న మాట్లాడుతూ బుర్కల నర్సింహ్మా కాంగ్రేస్ పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. బుర్కల నర్సింహ్మా మరణం కాంగ్రేస్ పార్టీకి తీరని లోటని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాపిడి రాములు , గ్రామ శాఖ అధ్యక్షుడు ఇటిక శ్రవణ్, నరాముల వెంకన్న, బొడ్డు వెంకన్న, మారగోని యాలాద్రి, మారగోని సత్యం, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ క్యాన్‌లు పంపిణీ

**ప్రజాపక్షం/వలిగొండ** ః బీజేపీ కిసాన్ మోర్చా వలిగొండ మండల అధ్యక్షులు కొత్త రామచందర్ తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా ముద్దాపురం గ్రామ పంచాయతీలో గ్రామ ప్రజలకు ఉచితంగా వాటర్ క్యాన్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బొల్ల సుదర్శన్, బీజేపీ జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, బీజేపీ మండల కార్యదర్శి మందుల నాగరాజు పాల్గొన్నారు.



# వైఎస్ఆర్ ఆశయాలను సాధించాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** దివంగత నేత మాజీ సీఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా బంగారుగడ్డలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు ఆయన చేసిన సేవలు ఎనలేనివన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు చిలుకూరు బాలకృష్ణ, చల్లా అంజిరెడ్డి, బెజ్జం సాయి, ధీరావత్ స్కైలాబ్‌నాయక్, ఉబ్బపల్లి కాశయ్య, ముదిరెడ్డి నర్సిరెడ్డి, దేశిడి శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



**ప్రజా పక్షం /నల్లగొండ టౌన్ :** పేద ప్రజల జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి వారి సేవలను కొనియాడారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైయస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం నల్లగొండ పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, నాయకులు కత్తుల కోటి, కూసుకుంట్ల రాజిరెడ్డి,చిట్ల వెంకటేశం, మధుసూదన్ రెడ్డి, శ్యాంసుందర్, గాదరి రవి, దొంతినేని నాగేశ్వరరావు, కిన్నెర అంజి పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/మునగాల:** మాజీ ముఖ్యమంత్రి, దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉప్పుల జానకిరెడ్డి, కాసర్ల కోటయ్య, కాసర్ల వెంకట్, గంధం సైదులు, గోవింద్, మండవ శ్రీను, నాగరాజు పాల్గొన్నారు. వైఎస్సార్ వర్ధంతి వేడుకలను మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో వైఎస్సార్ అభిమానులు, నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోళ్ల వెంకటరెడ్డి, రణబోతు అప్పిరెడ్డి, లక్ష్మయ్య, సరికొండ నాగరాజు, సుందర్ రెడ్డి, రవి, ఉపేందర్, నవీన్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు, పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, ఎగిరి యాదగిరి పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, బ్రాహ్మణ వెల్లెంల ఉదయసముద్రం రిజర్వాయర్ ప్రధాత, డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మండలం పరిధిలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలోని విగ్రహానికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, ఏమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తుల ఉషయ్య తో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, యాదవ సంఘం అధ్యక్షులు నల్లబోతు సత్తయ్య, కాంగ్రెస్ నాయకులు పల్లె నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/మోటకొండూర్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజు, పట్టణ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య ఆధ్వర్యంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొంతం మోహన్ రెడ్డి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మాజీ సీఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ వద్ద పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బట్టె సంతోష్‌కుమార్, జింకల ప్రభాకర్, గోదాసు పృధ్వీరాజ్, వనం చంద్రశేఖర్, మహమ్మద్ నాసర్, జెల్లా వెంకటేశం, సాల్వేరు లింగం, మహమ్మద్ అక్రమ్, అప్పం లక్ష్మీనారాయణ, కొత్తపల్లి అబ్రహం తదితరులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ పట్టణ కేంద్రంలో దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ నూతి రమేష్, మాజీ సర్పంచ్ ఉపేందర్ బోస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/డిండి;** దివంగత మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా మంగళవారం డిండి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానిక పూమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డిండి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, మత్స్యకార సొసైటి చైర్మన్ కాశన్న, మండల యూత్ అధ్యక్షులు సాయి, నాయకులు వెంకటేష్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/దేవరకొండ;** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం దేవరకొండ పట్టణంలోని ఎంఎల్‌ఏ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు యూనుస్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు రాంసింగ్, నియోజకవర్గ అధ్యక్షులు హరికృష్ణ, మండల అధ్యక్షులు రాజు, సైదులు, అశోక్, వెంకటయ్య, రవీందర్, లక్పతి, శ్రీను పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కోదాడరూరల్:** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను మంగళవారం మండల పరిధిలోని దొరకుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైఎస్సార్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలకి సురేష్, గద్దల వెంకటేశ్వర్లు, పత్తిపాక వెంకటేశ్వర్లు, షేక్ జబ్బార్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చండూరు:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురష్కరించుకొని సెప్టెంబర్ 2 మంగళవారం రోజున చండూరు లో ఆయన వర్ధంతిని చండూరు కాంగ్రేస్ పార్టీ మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేశ్ యాదవ్, మున్సిపల్ కోర్డీనేటర్ గంట సత్యం పాల్గొన్నారు.





ఉండవల్లిలో..



## ఎలాంటి అవినీతి జరుగలేదు

**ప్రజాపక్షం/చండూరు:** కాలేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణ రైతులకు జల వరప్రదాయం అని దీనిని జీర్ణించుకోని కాంగ్రేస్ ప్రభుత్వం కాలేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవినీతి జరిగిందంటూ సిబిఐకి అప్పగించడం కెసిఆర్‌పై కక్ష సాధింపు చర్యేఅని మునుగోడు మాజీ ఎంఎల్‌ఏ కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం చండూరు పట్టణంలో కాంగ్రేస్ ప్రభుత్వం తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ మాజీ ఎంఎల్‌ఏ కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. చండూరు మున్సిపల్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్, చండూరు మాజీ జడ్‌పిటిసి కర్నాటి వెంకటేశం , మాజీ ఎంపిపి తోకల వెంకన్న, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ చంద్రకళ వెంకన్న పాల్గొన్నారు.



### కాళేశ్వరంపై కాంగ్రెస్ కుటిల రాజకీయం

**ప్రజాపక్షం/చింతపల్లి :** కాళేశ్వరంపై రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కుటిల రాజకీయం చేస్తుందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి విమర్శించారు. కేసిఆర్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరంపై రాష్ట్ర ప్రభుత్వం సిబిఐ విచారణకు ఆదేశించి నేపథ్యంలో మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మంగళవారం నాగార్జునాసాగర్ రహదారిపై రస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, ఉజ్జిని విద్యాసాగర్‌రావ్, వింజమూరి రవి, సుమతిరెడ్డి, ఎల్లంకి అశోక్, శ్రీశైలం, కొండల్ నాయక్, నిరసంహారావు, రామారావు, విజయ్‌ప్రసాద్, ఆరెకంటి రాధాకృష్ణ పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** స్థానిక ఎన్‌జి కళాశాల ముందు గణేష్ ఉత్సవ కమిటీ నెలకొల్పిన గణనాథుని మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూర్వ ఎన్‌జి కళాశాల విద్యార్థి సంఘు నాయకులు బోనగిరి దేవేందర్,పర్వతం వేణు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తోటగిరి బాబు,సాయి కిరణ్,విష్ణు,తోటరాజు, గణేష్,రాము,సచిన్,వాసు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



నందికొండ



మునుగోడు

# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

## - కలెక్టర్ జితేష్ వి పాటిల్



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. సిఎం పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులతో టెలీకాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బుధవారం ముఖ్యమంత్రి చంద్రుగొండ మండలంలోని బెండాలపాడు గ్రామంలో జరిగే ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుందని, పెద్ద ఎత్తున పూర్తయిన ఇండ్లలో పండుగ వాతావరణంలో గృహ ప్రవేశాలు జరగడం చారిత్రాత్మకం అన్నారు. మారుమూల గిరిజన ప్రాంతమైన బెండాలపాడు గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికై అధిక సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాలు పూర్తి కావడం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ గ్రామాన్ని సందర్శించి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. సభా ప్రాంగణానికి వచ్చే లబ్దిదారులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా రవాణా, తాగునీరు, పారిశుధ్యం, వైద్య సహాయం, భద్రత వంటి ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. మధ్యాహ్నం 12 గం.లోపే అన్ని బస్సులు సభా ప్రాంగణానికి చేరుకునేలా ప్రణాళికలు రూపొందించాలని, ప్రతీ బస్సుకు ఒక ఇంచార్జిని నియమించాలనిన్నారు. సభలో జనసంచారం కారణంగా ఒత్తిడి తలెత్తే అవకాశం ఉన్నందున చిన్నపిల్లలు, గర్భిణీలు, బాలింతలు రాకుండా చూడాలని సూచించారు. సభ ముగిసిన తర్వాత తిరిగి తమ గమ్యస్థానాలకు చేరుకునే వరకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర స్పష్టం చేశారు. జిల్లా గౌరవానికి అనుగుణంగా ముఖ్యమంత్రి పర్యటన అత్యంత పకడ్బందీగా విజయవంతంగా సాగేందుకు జ ఇల్లా యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

## ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పులశాంతి కుమార్



**ప్రజాపక్షం/మోత్కూర్ :** పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని, బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో మోత్కూర్ పట్టణ కేంద్రంలో మంగళవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు ర్యాలీగా మార్కెట్ నుండి అంబేద్కర్ చౌరస్తాకి నినాదాలు చేస్తూ వచ్చారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన ధర్నాను ఉద్దేశించి ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పులశాంతి కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత నాలుగు విద్యాసంవత్సరాల నుండి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిల విడుదల లేక విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సమితి సభ్యులు చిప్పలపల్లి వంశీ కుమార్, రాంపక చందు, సాయిచరణ్, నాయకులు ఉదయ్ కిరణ్ సుమన్, సాయికుమార్, రజిత, ప్రవళిక, సోనీ, రాజశేఖర్, ప్రభాస్, భరత్, సాయి, వరుణ్, రోహిత్‌పాల్గొన్నారు.

# పోరాట స్ఫూర్తి శిఖరం రామనాథం : దండి

## -వర్ధంతి సందర్భంగా ఘన నివాళి




**ప్రజాపక్షం/ ఖమ్మం :** పేదల పక్షాన కడ వరకు పోరాడిన సర్వదేవభట్ల రామనాథం పోరాట స్ఫూర్తి శిఖరమని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. భూస్వామ్య కుటుంబంలో జన్మించి వందలాది ఎకరాల భూమిని పేదలకు పంచి ఇచ్చిన త్యాగమూర్తి అని ఆయన అన్నారు. సర్వదేవభట్ల రామనాథం వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో రామనాథం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ సాయుధ తెలంగాణ పోరాటంలో రామనాథం కీలక భూమిక పోషించారన్నారు. నైజాం ప్రభుత్వ నిర్బంధాలను ఎదుర్కొని సాయుధ తెలంగాణ పోరాటంలో ముందు భాగాన నిలిచిన మహోన్నతుడన్నారు. సింగరేణి కార్మికులు వెట్టి చాకిరితో మగ్గుతున్న సమయంలో సహచరులతో కలిసి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌ను స్థాపించి సింగరేణి కార్మిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. కడవరకు కమ్యూనిస్టుగా పనిచేసిన రామనాథం నేటి తరాలకు మార్గదర్శి అని సురేష్ తెలిపారు. రామనాథం అడుగుజాడల్లో పని చేయడమే ఆయనకు మనమిచ్చే నివాళి అని సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు సిద్దినేని కర్ణకుమార్, బిజి క్లెమెంట్, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, రావి శివరామకృష్ణ, తోట రామాంజనేయులు, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, జిల్లా సమితి సభ్యులు గాదె లక్ష్మి నారాయణ, మల్లేష్, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# దాతలు ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం



**ప్రజాపక్షం/మోత్కూర్ :** పాఠశాల అభివృద్ధి కొరకు దాతలు మౌలిక వసతులు ఏర్పాటుకు కృషి చేయడం అభినందనీయమని వారి దాతృత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మి నర్సింహారెడ్డి విద్యార్థులను కోరారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పాఠశాల పూర్వ విద్యార్థి విశ్రాంత లెక్చరర్ వడ్డేపల్లి లక్ష్మి నరసయ్య పాఠశాల లైబ్రరీ మరియు వృత్తి విద్య కేంద్రానికి పుస్తకాలు టేస్తకాలు కుట్టుమిషన్లు అందజేసిన సందర్భంగా జరిగిన అభినందన సన్మానోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ముందుగా గ్రంథాలయాన్ని దాత లక్ష్మి నరసయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను తిలకించిన అతిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు విశ్రాంత ఉపాధ్యాయులు టి.మనోహరాచారి, వారాల యాదగిరి అవిలి మల్లు, వివిధ పార్టీల నాయకులు పోచం సోమయ్య, సత్యనారాయణ చారి, అన్నెపు వెంకట్, పాఠశాల ఉపాధ్యాయులు అరవిందరాయుడు పాల్గొన్నారు.

# బిజెపి, కాంగ్రెస్ కుమ్మక్కుతోనే సిబిఐ విచారణ

## -కెసిఆర్‌ను ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండమే
## -సిబిఐ విచారణను నిరసిస్తూ బిఆర్‌ఎస్ ఆందోళన






**ప్రజాపక్షం/ ఖమ్మం :** కాంగ్రెస్, బిజెపి కలిసి కుట్ర పూరిత వైఖరితో తెలంగాణ తెచ్చిన కేసిఆర్‌పై సిబిఐ విచారణ అంశాన్ని తెరపైకి తెచ్చాయని బిఆర్‌ఎస్ నేతలు ఆరోపించారు. తెలంగాణ తెచ్చిన వ్యక్తిపై చేయి వేస్తే రాష్ట్రం అగ్నిగుండమవుతుందని వారు హెచ్చరించారు. పార్టీ పిలుపు మేరకు మంగళవారం బిఆర్‌ఎస్ శ్రేణులు స్థానిక జెడ్పి సెంటర్ వద్ద సిబిఐ విచారణను నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బిఆర్‌ఎస్‌నాయకులు మాట్లాడుతూ కాళేశ్వరం ద్వారా బీడు బారిన భూములకు కేసిఆర్ సాగునీటిని అందించారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంటే మూడు బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 21 పంపు హౌజ్‌లు, 1531 కిలో మీటర్ల గ్రావిటి కెనాల్స్, 203 కిలో మీటర్ల సొరంగ మార్గాలు, 141 టిఎం సిల స్టోరేజీ, ఎత్తిపోతల మిశ్రమని వారు తెలిపారు. ఇంత పెద్ద కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి వంద ఫిల్లర్లలో మూడు ఫిల్లర్లు కుంగాయని కాంగ్రెస్ రాద్దాంతం చేస్తుందన్నారు. బిఆర్‌ఎస్‌ను అణగద్రొక్కేందుకు కాంగ్రెస్, బిజెపి మిలాఖత్ అయ్యాయని బిఆర్‌ఎస్ నేతలు ఆరోపించారు. విచారణను కాలయాపన చేస్తూ బిఆర్‌ఎస్ నేతలను బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వ్యక్తిగత సహాయకుడు చిరుమామిళ్ల కిరణ్, నాయకులు బచ్చు విజయ్‌కుమార్, ఆర్‌జెసి కృష్ణ, మగ్బూల్, ఖమర్, నాగచంద్రారెడ్డి, బత్తుల మురళి, కిషోర్, తాజుద్దీన్, జ్యోతిరెడ్డి, పసుమర్తి రాంమోహన్, పల్లా రోజ్‌లీనా, కూరాకుల వలరాజు, మాటేటి నాగేశ్వరరావు, దేవభక్తిని కిషోర్, సుబ్బారావు, షకీనా తదితరులు పాల్గొన్నారు. ఆందోళన చేస్తున్న వారిని అరెస్టు చేసి టూటౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. టూటౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట బిఆర్‌ఎస్ ఆందోళన నిర్వహించింది.

# గణేష్ నిమజ్జనానికి పటిష్ఠ భద్రత ఏర్పాట్లు పూర్తి




**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్ :** వినాయక నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని వల్లభ రావు చెరువులో నిమజ్జనం జరిగే ప్రాంతాన్ని జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ తో కలిసి పరిశీలించారు. ఈనెల 5 న గణేష్ నిమజ్జనం జరగనున్న దృష్ట్యా వల్లభ రావు చెరువుతోపాటు, హాలియా సమీపంలోని 14 వ మైలు రాయి వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.వినాయక విగ్రహాల నిమజ్జనానికి క్రేన్‌లు ఏర్పాటు,గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, అవసరమైనంత వెలుతురు ఉండేలా లైటింగ్,తాగు నీరు,బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు.స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్,ఆర్ డి ఓ వైఅశోక్ రెడ్డి,డి ఎస్ పి శివరాం రెడ్డి,మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ,తదితరులు ఉన్నారు.

# అన్నదానం కార్యక్రమం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని ఈదులగూడ బొడ్రాయి వద్ద శ్రీ ఆంజనేయ గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో 31వ వినాయక చవితి వార్షికోత్సవంలో భాగంగా మంగళవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్ ప్రారంభించి భక్తులకు అన్న వితరణ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు చల్లా వెంకన్న,పుట్టపాక శ్రీను, కాంతా రెడ్డి, రమేష్‌నాయక్, పాతూరి శరత్, బొందరు పార్వతి తదితరులు పాల్గొన్నారు.





ఫోటో– శ్రీనివాస్, హాలియా

# గర్జిస్తున్న మేఘం...

గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మంగళవారం ఇబ్రహీంపేట సాగర్ ఎడమ కాలువ వద్ద ఆకాశం లో మేఘుడు దాగి కుంభవృష్టిని కురిపించేందుకు సిద్ధంగా ఉన్నా... కృష్ణమ్మ నీవు సిద్ధమేనా అన్నట్లుగా ఉన్న ఈ చిత్రం ప్రమాద ఘంటికలను సూచిస్తుంది. భారీ వర్షాల నేపథ్యంలో ఆకాశంలో మేఘావృతమైన మేఘం ప్రశాంతంగా ఉన్నా... తాను కురిస్తే వచ్చే ప్రమాదం ఎంత భయానకంగా ఉంటుందో చెప్పేముందు ఇలా ప్రశాంతంగా కనిపిస్తూ కనువిందు చేస్తుంది.

# కంచర్ల పూజలు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని పానగల్ రోడ్డు 19వ వార్డ్ లో వివిధ కాలనీల్లో గల ఏర్పాటుచేసిన గణేష్ మం డపాల వద్ద మంగళవారం నల్లగొండ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

